జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతిపక్షం - ప్రజలకోసం
నిజామాబాద్, కామారెడ్డి
గురువారం 14, ఆగస్టు 2025 www.prajajyothinews.com పేజీలు :08

# ప్రభుత్వ పాఠశాల తనిఖీ

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి






## నేటితో ముగియనున్న..

# పీఏసీఎస్‌ల పదవీ కాలం

- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకం
- పీఏసీఎస్,డీసీసీబీ పాలకవర్గాల్లో తీవ్ర ఉత్కంఠ

నాగిరెడ్డి పేట్ ఆగస్టు13(ప్రజాజ్యోతి)

అన్నదాతలకు విస్తృత సేవలు అందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) పాలకవర్గాల గడువు గురువారంతో ముగిసిపోనుంది. దీంతో ఎన్నికలు నిర్వహిస్తారా లేక పాలకవర్గ పదవీకాలాన్ని మరోసారి పొడిగిస్తారా అన్న ఉత్కంఠ నెలకొంది. 2019, ఫిబ్రవరిలో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. అయిదేళ్ల తర్వాత వీటికి ఎన్నికలు నిర్వహించాలి. గడువు ముగిసిన తర్వాత ఆరు నెలల పాటు పదవీకాలం పొడిగించారు. ఇప్పటికే జిల్లా పరిషత్,మండల పరిషత్,మున్సిపల్,గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసిపోయి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. తాజాగా వ్యవసాయ సహకార సంఘాలు కూడా చేరనున్నాయ లేదా ఏదైనా పొడిగింపు జరుగుతుందా అని పీఏసీఎస్,డీసీసీబీ పాలకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమించిన పాలకవర్గాలే ఇంకా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో చాలా మంది చైర్మన్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు వివరాలు 2లో..

## మాదకద్రవ్యాల దుర్వినియోగం

# నిర్మూలనే లక్ష్యం



-డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం
-మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనే లక్ష్యంగా “నశా ముక్త్ భారత్ అభియాన్”
-మత్తు పదార్థాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నశా ముక్త్ యాంటీ సోల్జర్ ప్రతిజ్ఞ



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మీద ఉంది

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

ఇసుక రేట్లు పెంచి ప్రజలను ఇబ్బంది చేస్తే కఠినంగా వ్యవహరిస్తా

పూరి గుడిసె, పెంకిటిలు లేకుండా చూడడమే నా లక్ష్యం

ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

## భారీ వర్షాల నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువును సందర్శించిన జిల్లా ఎస్పీ



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మద్నూర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** బుధవారం రోజు మధ్యాహ్నం 3 గంటలకు సంబంధిత తహసీల్దార్ కార్యాలయం మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున డోంగ్లి మండలంలోని మండల అధికారులకు తగు చర్యలకు సలహాలు సూచనలు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ మరియు స్పెషల్ ఆఫీసర్ మరియు ఎస్ఐ విజయ్ కొండ మండలంలోని పంచాయతీ కార్యదర్శి లు పాల్గొనడం జరిగింది. ఇతర మండలాధికారులు ఏ ఈ ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ ఎలక్ట్రిసిటీ ఏవో అగ్రికల్చర్ మెడికల్ ఆఫీసర్ ఇన్చార్జ్ ఎంపీడీవో కూడా పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ




**భిక్కనూరు ఆగస్టు 13(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ప్రభు కిరణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను, సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది అందరూ ఈ మూడు రోజులు అధిక వర్షపాతం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పది రోజుల్లో డెలివరీకి ఉన్న గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూ చించారు వారి ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి యమీమా,ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ మరియు సుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారుల అత్యవసర సమావేశం




**గాంధారి, ఆగస్టు 13(ప్రజాజ్యోతి)** రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో గాంధారి మండల అధికారులు అప్రమత్తమయ్యారు. బుధవారం రోజున మండల ప్రత్యేక అధికారి మురళి ఆధ్వర్యంలో జరిగిన అత్యవసర సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు కీలక సూచనలు జారీ చేశారు. ఈ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గానీ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. వర్షాల సమయంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయించాలి. అలాగే, తాగునీటి సరఫరాను జాగ్రత్తగా పర్యవేక్షించి, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వంటివి అందుబాటులో ఉంచాలి. పాత, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అవి కూలిపోయే ప్రమాదం ఉన్నట్లయితే ఆ కుటుంబాలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వాగుల పైన ఉన్న బ్రిడ్జిలపై నుంచి నీరు ప్రవహిస్తున్నప్పుడు, ప్రమాదాలను నివారించడానికి వెంటనే అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి మురళి, ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ రేణుక చౌహన్, ఎస్.ఐ. ఆంజనేయులు, ఎంపీవో లక్ష్మీనారాయణ,వ్యవసాయ అధికారి రాజలింగం మరియు ఇతర మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న పీఏసీఎస్‌ల పదవీ కాలం

**- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకం**

**- పీఏసీఎస్,డీసీసీబీ పాలకవర్గాల్లో తీవ్ర ఉత్కంఠ**



**నాగిరెడ్డిపేట్ ఆగస్టు13(ప్రజాజ్యోతి)** అన్నదాతలకు విస్తృత సేవలు అందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్) పాలకవర్గాల గడువు గురువారంతో ముగిసిపోనుంది. దీంతో ఎన్నికలు నిర్వహిస్తారా లేక పాలకవర్గ పదవీకాలాన్ని మరోసారి పొడిగిస్తారా అన్న ఉత్కంఠ నెలకొంది. 2019, ఫిబ్రవరిలో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. అయిదేళ్ల తర్వాత వీటికి ఎన్నికలు నిర్వహించాలి. గడువు ముగిసిన తర్వాత ఆరు నెలల పాటు పదవీకాలం పొడిగించారు. ఇప్పటికే జిల్లా పరిషత్,మండల పరిషత్,మున్సిపల్,గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసిపోయి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. తాజాగా వ్యవసాయ సహకార సంఘాలు కూడా చేరనున్నాయ లేదా ఏదైనా పొడిగింపు జరుగుతుందా అని పీఏసీఎస్,డీసీసీబీ పాలకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమించిన పాలకవర్గాలే ఇంకా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో చాలా మంది చైర్మన్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించింది. ఈ గడువు సమయం కూడా ఆగస్టు 14వ తేదీతో ముగిసిపోనుంది.

**ప్రభుత్వ నిర్ణయమే కీలకం...**

పీఏసీఎస్‌ల పదవీ కాలం పొడిగింపు విషయంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకంగా మారునుంది. ఆగస్టు 14 లోపు గడువు సమయం పొడిగింపుపై ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆగస్టు 15 నుంచి పీఏసీఎస్‌లతో పాటు డీసీసీబీ పాలకవర్గాలు పూర్తిగా రద్దయ్యే అవకాశం ఉంది. మొదట 2020 ఫిబ్రవరి 15న పీఏసీఎస్‌లకు ఎన్నికలు జరిగాయి. దీంతో 2025 ఫిబ్రవరి 15తో ఐదేళ్ల పదవీకాలం ముగిసిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి రావడం ఆవెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదని భావించి మరో ఆరు నెలల పాటు గడువు సమయాన్ని పొడిగించింది. దీంతో ఈ నెల 14తో ఈ గడువు సమయం కూడా ముగిసిపోనుంది. రెండోసారి పొడిగింపు లేకపోతే చైర్మన్లు, డైరెక్టర్ల తమ పదవులు కోల్పోనున్నారు.

# తలరాతను మార్చే ఆయుధమే విద్య

**- ఎస్సై భార్గవ్ గౌడ్**




**నాగిరెడ్డిపేట్,ఆగస్ట్13(ప్రజాజ్యోతి):** తలరాతను మార్చే ఆయుధమే విద్య అని నాగిరెడ్డి పేట మండల్ ఎస్ఐ భార్గవ్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తమ భవిష్యత్తు తమ చేతిలో ఉందని, మనకు బ్రహ్మరాత రాశాడు అని కాకుండా విద్యార్థి దశను శ్రద్ధ స్వయం క్రమశిక్షణతో విద్యను ఉత్తమ ఆయుధంగా మార్చుకొని సక్రమంగా వినియోగిస్తే భవిష్యత్తు బంగారుమయం అవుతుందని, చిన్న వయసులో ఉద్యోగం సాధిస్తే తొందరగా జీవితంలో స్థిరపడచ్చు అని, చదువు కాకుండా చెడు విసనాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంతా అంధకారం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలంటే నిరంతర కృషి అవసరమని, ఉద్యోగం సాధించే వరకు పోరాడుతూ ఉండాలని, దేశ సేవ చేసేందుకు అగ్నిపత్ లాంటి అవకాశాలు విద్యార్థులకు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని లక్ష్యం చేరుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి,అధ్యాకులు, నాయకులు మురళి గౌడ్,మురళి,తదితరులు పాల్గొన్నారు.

# అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మండల ప్రత్యేక అధికారి ఇంద్రసేన్**

**నాగిరెడ్డిపేట్,ఆగష్టు13(ప్రజాజ్యోతి):** అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి ఇంద్ర సేన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఇంద్ర సేన్ రెవెన్యూ పోలీస్,ఇరిగేషన్,విద్యుత్,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు వాతావరణ శాఖ నుంచి భారీ వర్షం హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేయాలని,భారీ వర్షాల వల్ల మండలంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు . అధికారులు అందుబాటు లో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని,వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు వాగుల్లో,చెరువుల్లో చేపలు పట్టడానికి వెళ్లవద్దని సూచించారు. గేదెల కాపర్లు జాగ్రతగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో ప్రజలు బయటకు వెళ్లవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆరోగ్య సదస్సు

**పాల్వంచ ఆగస్టు 13. (ప్రజా జ్యోతి)** పల్వంచ మండలానికి సంబంధించిన ఆరోగ్య శాఖ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సూపర్వైసర్లు, వ్యవసాయ శాఖ ఏవో ఏ ఈ ఓ ఐ లు, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్లు, ఉపాధి హామీ పథకం ఏపీఓఐ ఎఫ్ ఏ లు, ఎంపీ ఓ మరియు పంచాయతీ కార్యదర్శిలు, విద్యా శాఖ ఎంఈఓ ఎం ఆర్ పి లు, పశు సంవర్ధక శాఖ డాక్టర్లు, పంచాయతీ రాజ్, విద్యుత్, రోడ్డు భావనల శాఖ, హౌసింగ్ శాఖ ల ఏ ఈ లు, అటవీ శాఖ, పోలీస్ ఇన్స్పెక్టర్, ఫిషరీ ఫీల్డ్ అసిస్టెంట్, ఇందిర క్రాంతి పథకం ఏపిఎం సీసీ లు, మండల రెవెన్యూ అధికారి, ఆర్ ఐ సర్వేయర్ లు, ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినకామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి మరియు అడ్లూర్ యెల్లారెడ్డి చెరువును సందర్శించిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 13. (ప్రజాజ్యోతి)** వాతావరణ శాఖ ద్వారా 3-4 రోజులు భారీ వర్షాలు కురిసే హెచ్చరికలు ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలిజిల్లాలో వర్షాలతో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్ 100 లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 కాల్ చేసి సహాయం పొందవచ్చు. 24/7 పోలీస్ సేవలు అందుబాటులో ఉండును. వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ శాఖ ప్రకటన ప్రకారం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం తీసుకోవాలిసిన చర్యలు, వివిద శాఖల అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రోడ్డుకు ఇరువైపులా స్టాపర్స్ పెట్టి ప్రజల రాకపోకలను నిలుపుదల చేయాలని సూచించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో మరియు ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో ముందస్తుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కావున అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరద ఉద్ధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ఎవరైనా సమస్యలో లేదా ఇబ్బందుల్లో ఉంటే డయల్ 100 లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 నెంబర్లకు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని జిల్లా ఎస్పి తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువును సందర్శించిన జిల్లా ఎస్పీ



**సదాశివనగర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర సూచించారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి చెరువును బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వివిధ డిపార్ట్మెంట్స్ అధికారులతో కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది విధులు సమిష్టిగా నిర్వర్తించాలని అన్నారు. వాతావరణ శాఖ ద్వారా 3-4 రోజులు భారీ వర్షాలు కురిసే హెచ్చరికలు ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం తీసుకోవాలిసిన చర్యలు, వివిద శాఖల అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రోడ్డుకు ఇరువైపులా స్టాపర్స్ పెట్టి ప్రజల రాకపోకలను నిలుపుదల చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో మరియు ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో ముందస్తుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కావున అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరద ఉద్ధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ఎవరైనా సమస్యలో లేదా ఇబ్బందుల్లో ఉంటే డయల్ 100 లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 నెంబర్లకు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని తెలిపారు.

# బస్సులు పునరుద్ధరించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రకాష్ నాయక్ డిమాండ్

**గాంధారి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో నిరసన వెల్లువెత్తింది. బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గిరిజనులు బుధవారం నాడు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం అయ్యారు. దుర్గం గ్రామ పంచాయతీలోని 12 తండాలకు వెంటనే బస్సులను తిరిగి ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. 12 తండాలకు వెళ్లాల్సిన బస్సులు మధ్యలోనే ఆగిపోయాయి. ఈ బస్సులు ఆగిపోవడంతో ప్రజలు ప్రయాణానికి నానా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని డిపో మేనేజర్ని ఎన్నిసార్లు కలిసినా ప్రయోజనం లేదని ప్రకాష్ నాయక్ ఆరోపించారు. గతంలో ఉన్న ప్రభుత్వ హయాంలోనూ ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆయన వాపోయారు. పిస్కూల్ గుట్ట తండా, గుజ్జుల తండా, చిన్న గుజ్జుల్, దుర్గం, జెమిని, డప్పు, బీరుమల్, కొత్త బాది, సోమరం, అవుసల్ గుట్ట, గోల్లడి తండ, తిప్పారం తండాలకు తక్షణమే బస్సులు పునరుద్ధరించాలని వారు కోరారు. సమస్య పరిష్కారానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సహాయం చేయాలని కోరుతూ గిరిజనులు విజ్ఞప్తి చేశారు. బస్సులు తిరిగి నడిపేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఐబిఎస్ఎస్ జనరల్ సెక్రెటరీ దశరథ్, మాజీ సర్పంచ్ దేవి సింగ్, మాజీ ఎంపీటీసీ పిరియానాయక్, ఎల్లారెడ్డి జనరల్ సెక్రెటరీ హేంసింగ్, బలరాం, అర్జున్ నాయక్, ఏఐబిఎస్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జేత్రం, ఎల్ హెచ్ పి ఎస్ ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మహమ్మద్ అలీ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ యువజన నాయకులు ఎండి ఇలియాస్...



**మాచారెడ్డి ఆగస్టు 13. (ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండల కేంద్రంకాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అలీ కుటుంబ సభ్యురాలు ఇటీవల గుండె పోటుతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు షబ్బీర్ అలీ కుమారుడు మహమ్మద్ ఇలియాస్ ఈ కార్యక్రమంలో నౌసిలాల్ నాయక్, గుడుగుల శ్రీనివాస్, హస్మత్, ఖదీర్, అతిక్, శంకర్, బన్సీ, రాజిరెడ్డి, రామచంద్రం, అలీ, బద్రి, ఆమెర్, గంప ప్రసాద్, మినహాజ్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

# చద్మల్ తాండలో ఘనంగా పదవీ విరమణ వేడుకలు



**గాంధారి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని చద్మల్ తాండలో బుధవారం రోజున జెడ్పీ హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవీ విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల అభివృద్ధికి రెండు సంవత్సరాలు అవిశ్రాంతంగా కృషి చేసిన ఏఎంసీ పాఠశాల మాజీ ఛైర్మన్ బామన్ గంగా బాయికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆమె సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన సేవ్ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల హెచ్.ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ, గంగా బాయి ఛైర్మన్‌గా ఉన్న కాలంలో పాఠశాల అద్భుతమైన ప్రగతి సాధించిందని కొనియా డారు. "ఆమె నిరంతరం శ్రమించి విద్యార్థులలో చైతన్యం నింపారు. ఫలితంగా, మండల స్థాయిలో జరిగిన పోటీల్లో మా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సబ్జెక్టు ల పోటీల్లో అద్భుతమైన ఫలితాలు సాధించడమే కాకుండా, పదవ తరగతిలో 97 శాతం ఫలితాలతో పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు" అని అన్నారు. గంగా బాయి కుమారుడు గోపాల్ మాట్లాడుతూ, పిల్లలకు సేవ చేయడమే తన తల్లి లక్ష్యమని, భవి ష్యత్తులో కూడా ఆమె సమాజానికి సేవలు అందిస్తూనే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు శివశంకర్, నారాయణ, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు




**సదాశివనగర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో బాణాల రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలు అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు 120 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ ప్రముఖ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందరావు, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి శంకర్రావు, మండల కార్యదర్శి మార నారాయణరెడ్డి, జోనల్ అధ్యక్షుడు లొంక వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల తనిఖీ

## - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



**రామారెడ్డి ఆగస్ట13 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండలం రెడ్డి పేట్ గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ పాఠశాలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే దానిపై సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, త్రాగునీటి వసతులు, విద్యా బోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించి సహకరించాలన్నారు. విద్యా బోధన తీరుపై విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి యువకుడు మృతి

## - స్థానిక ఎస్సై లావణ్య



**రామారెడ్డి ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి గ్రామానికి చెందిన పోగుల నాగరాజు (37) గత కొంతకాలంగా మద్యం, పేకాట అలవాట్లకు బానిసై అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఈనెల 01న ఇంటి నుండి వెల్లిపోయి, 09 న గుర్తు తెలియని గడ్డి మందు తాగిన పరిస్థితిలో కుటుంబ సభ్యులు గుర్తించి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం అక్కడి నుండి మెడికేర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. మృతుడికి ఒక కొడుకు ఒక కూతురు కలరు, ఈ ఘటన పై రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో మృతుడి భార్య సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగుతుందని స్థానిక ఎస్ఐ లావణ్య తెలిపారు.

# మిస్సింగ్ కేసు నమోదు



**మాచారెడ్డి ఆగస్టు 13. (ప్రజాజ్యోతి)** మాచ రెడ్డి మండల కేంద్రంగజ్యానాయక్ తండా గ్రామానికి చెందిన భూక్య రఘు( 52 ) లంబాడి, వృత్తి వ్యవసాయం, ఈనెల 12న వాళ్ళ ఇంట్లో కుటుంబ సభ్యులకు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు. అతని ఆచూకీ కోసం చుట్టూ పక్కల, బంధువుల ఇంట్లో వెతికిన కూడా కనిపించలేదు. ఇంట్లో నుండి వెళ్ళేటప్పుడు తెలుపు రంగు షర్ట్, గోధుమ రంగు చెక్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. భూక్య రఘు యొక్క భార్య భూక్య సోనీ ఫిర్యాదు మేరకు మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. అతని ఆచూకీ ఎవరికైనా తెలిస్తే మాచారెడ్డి ఎస్సై మొబైల్ నెంబర్ 8712686151 కి సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ తెలపడం జరిగింది.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనే లక్ష్యం

-డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం

-మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనే లక్ష్యంగా "నశా ముక్త్ భారత్ అభియాన్"

-మత్తు పదార్థాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నశా ముక్త్ యాంటీ సోల్జర్ ప్రతిజ్ఞ.

-జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కామారెడ్డి టౌన్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేక సామూహిక ప్రతిజ్ఞ.







**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** 'నషా ముక్త్ భారత్ అభియాన్%– 2025' లో భాగంగా కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర్, హాజరై, అధికారులు మరియు సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ ఎం బి ఏ) అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరిగింది అని అన్నారు. జిల్లా పరిధిలో మాదకద్రవ్యాల సరఫరా, దుర్వినియోగంపై పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయి నిఘా ఉంచుతోందని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా, సాగు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అవసరమైతే పిడి ఏ సి టి అమలు చేస్తామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం అందరం కలసి పనిచేయాలని పిలుపునిస్తూ, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 13** రాబోయే నాలుగు రోజులు భార్య నుంచి అతి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో బీబీపెట్ మండల అధికారులు బుధవారం రోజున మండల ప్రత్యేక అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అత్యవసర సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు కీలక సూచనలు జారీ చేశారు. ఈ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గానీ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయించాలన్నారు. పాత, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అవి కూలిపోయే ప్రమాదం ఉన్నట్లయితే ఆ కుటుంబాలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అని చెప్పారు. పశువులు గొర్రెల మేకల కాపర్లు వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర ఉదయ్ కుమార్, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, సబ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఏపీఓ అబ్బ గౌడ్ మరియు విద్యుత్ అధికారులు హెల్త్ అధికారులు, ఆశ వర్కర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారుల అత్యవసర సమావేశం

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 13** పెద్ద కొడపగల్ మండల కేంద్రములోని రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి కిషన్ అధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరము ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతూ...రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమతవ ుతంగ ఉండాలిఅనిఅదేశించారు. ఈ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గానీ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. వర్షాల సమయంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయించాలి. తాగునీటి సరఫరాను జాగ్రత్తగా పర్యవేక్షించి, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వంటివి అందుబాటులో ఉంచాలి. పాత, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అవి కూలిపోయే ప్రమాదం ఉన్నట్లయితే ఆ కుటుంబాలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వాగుల పైన ఉన్న బ్రిడ్జిలపై నుంచి నీరు ప్రవహిస్తున్నప్పుడు, ప్రమాదాలను నివారించడానికి వెంటనే అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి కిషన్, తహసిల్దార్ దశరథ్, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్, గ్రామీణ మంచి నీటి సరఫరా అధికారి రచప్ప, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మీద ఉంది

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మీద ఉంది

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## ఇసుక రేట్లు పెంచి ప్రజలను ఇబ్బంది చేస్తే కఠినంగా వ్యవహరిస్తా

## పూరి గుడిసె, పెంకిటిలు లేకుండా చూడడమే నా లక్ష్యం

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్ళే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. లబ్దిదారుల పిర్యాదులు స్వీకరించి, సమస్యలు తెలుసుకొని, ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు, అవినీతి, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నాయని, మన నియోజకవర్గంలో కూడా దాదాపు అన్ని గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో పూరి గుడిసె, పెంకుటిల్లు కనిపించకూడ దు అనేదే తన లక్ష్యం అని ఆయన పునరుద్ఘాటించారు. ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉన్నా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులు ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించి నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. నిర్మాణ దశలను బట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యేట్లు చూస్తామని అన్నారు. దళారులు ఇష్టారీతిగా ఇసుక రేట్లు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల అభ్యున్నతి కోసమే పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త మీద ఉందని అన్నారు. జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలతో పని చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న అధికారులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# బిల్లుల మంజూరులో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తాం...

## - జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సాయన్న.



**ఎడపల్లి ఆగస్ట్ 13 (ప్రజాజ్యోతి)** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల మంజూరులో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఇందిరమ్మ ఇళ్ళ మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సాయన్న అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నాటువంటి ఇందిరమ్మ ఇళ్ళను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 533 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యాయని అందులో 333 మంది లబ్ధిదారులు ఇప్పటికే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించగా ఇంకా 200 మంది లబ్ధిదారులు పనులు ప్రారంభించాల్సి ఉందని అన్నారు. ఒక్కకుర్నపల్లి గ్రామంలో 38 మందికి ఇళ్ళు మంజూరు అయ్యాయని అందులో 22 మందికి ఇప్పటికే బిల్లులు మంజూరు అయ్యాయని తెలిపారు. తొమ్మిది మందికి ఆర్జిత పాత్రలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిల్లులు రాని లబ్ధిదారులకు డ్వాక్రా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాన్ని మంజూరు చేయడం జరుగుతుందని బిల్లులు మంజూరు అయ్యాక నాలుగు విడతలుగా రుణాన్ని చెల్లించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల అధికారులు ఎంపిడిఓ, ఐకేపీ ఏపీయం, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు గాంధారి హన్మంతు రెడ్డి, పరిగె సాయిలు, కృష్ణ రెడ్డి, సంజయ్, శేఖర్ రెడ్డి, కట్నపల్లి రాజా గౌడ్, గంగాధర్, కొంద్ర గంగమని, ఎజాస్ తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం విడనాడాలి

**సిరికొండ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో బుధవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేలు మంజూరు చేయాలి. వ్యవసాయ కూలీలందరికీ పంచాయతీలో ఐడి కార్డులు ఇవ్వాలి. ఉపాధి హామీ పనికి పోవాలని నిబంధన రద్దు చేయాలి. పంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి సెక్రెటరీ శ్రీకాంత్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్, మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను పూర్తిగా విస్మరించి వ్యవసాయ కూలీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్మికులకు కార్మికుల అన్న గుర్తింపు లేదని కనీస గౌరవం కూడా లేకుండా పోయిందన్నారు. వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వీడకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనకూ పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆర్మూర్ డివిజన్ నాయకుడు రిక్క దామోదర్, మండల సహాయ కార్యదర్శి భూమా గౌడ్, ఉమ్మడి జిల్లాల కోశాధికారి ఎస్ కిషోర్, నాయకులు జి బాల్ రెడ్డి, జి ఎర్రన్న, ఎం మోహన్, తదితరులు పాల్గొన్నారు



# మండలంలోని అధికారులను అప్రమత్తం చేసిన తహసిల్దార్



**భిక్కనూరు ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సునీత దేవి ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ రంగ అధికారుల ను అప్రమత్తం చేయడం జరిగింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో నాలుగు రోజులు భారీ వర్షాలు ఉన్న అందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని సూచించారు. అదేవిధంగా పాత ఇళ్లలో ఉన్నవారిని సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ఎప్పుడు ఎక్కడ ఎలాంటి అవసరం వచ్చినా ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండే విధంగా అప్రమత్తమై ఉండాలని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి ,మరియు ఎస్ఐ ఆంజనేయులు, అన్ని గ్రామా పంచాయతీ ల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేకపై ప్రతిజ్ఞ




**ఎల్లారెడ్డి ఆగష్టు-13(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేకపైవిద్యార్థులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతిజ్ఞ చేయడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్ అన్నారు. తాము మాదకద్రవ్యాల జోలికి పోమని, తమ పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం జరిగితే పోలీసు య ంత్రాంగానికి సమాచారం ఇచ్చి, సమాజా రక్షణకు తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్రకాంత్, కళాశాల మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, అధ్యాపకులు జె. శివకుమార్, అమరేశం ప్రభాకర్ రావు , డాక్టర్ అరుణ్ కుమార్, నాగా నిక, చంద్రకాంత్, కృష్ణ ప్రసాద్, రాణి, సంతోష్, డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దు రాజు, మహమూద్, మోయిన్, స్వప్న, సురేష్ రెడ్డి, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# హర్ ఘర్ తిరంగా -మువ్వన్నెల జెండా గొప్పతనం

**మాక్లూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి )** బీజేవైఎం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బుధవారం లిహర్ ఘర్ తిరంగా లికార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల బీజేవైఎం అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో విజయ్ ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి 63 జాతీయ రోడ్డు మీదుగా జాతీయ జెండాలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కో కన్వీనర్ అమందు విజయ్ క్రిష్ణ మాట్లాడారు.. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారాధ్యంలో దేశం సుభిక్ష పరిపాలన కొనసాగుతుంద న్నారు. ఆగస్టు 15 నా ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురావేయాలని కోరారు. మండల బీజేవైఎం అధ్యక్షులు మాట్లాడుతూ.. యువకులు దేశం కోసం ధర్మం కోసం సేవకై అనునిత్యం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మాదరి మమత రాజేశ్వర్, జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, ముప్పేడి గంగన్న, ఓబీసీ నియోజకవర్గ కన్వీనర్ గంగోని వినోద్, మండల ప్రధాన కార్యదర్శులు దేదావత్ రమేష్ నాయక్, కోలుకుల రాజేందర్ రెడ్డి, సంజీవ్ యాదవ్, మండలలి లిబీజేవైఎం ప్రధాన కార్యదర్శులు ప్రణీత్, సిసింద్రీ, మండల మాజీ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగపూర్ లో మహా మార్కింగ్ మేళా. - కార్యదర్శి సంధ్య

**కమ్మర్ పల్లి ఆగస్టు 13,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామం లో బుధవారం రోజున మహా మార్కింగ్ మేళా లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజరి ఐనా లబ్దిదారులు నిర్మాణం కొరకు ముగ్గులు పోసినట్లు గ్రామ కార్యదర్శి కే. సంధ్య తెలిపారు. మంజూరు ఐనా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పేపర్స్ ను ఆమె అందచేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి సంధ్య త్వరతగతంగా పనులు పూర్తి చేసి. సకాలంలో ఇల్లు పూర్తి చేస్తామన్నారు.

## వివాహానికి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్



**మాక్లూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి )** బారాస పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ సోమ భరత్ కుమార్ కుమారుడి వివాహం హైదరాబాదులోని ఎస్. ఎన్. ఆర్ పుష్ప కన్వెన్షన్ హాల్ లో జరిగింది. వేడుకకు నిజామాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట బారాస నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు హెచ్చరిక. చేసిన పంచాయతీ సెక్రెటరీ సింగోటం



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండలంలోనిగంగారాం తాండ గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు ప్రజలకు తెలియజేయునది ఏమనగా మన రాష్ట్రంలో ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న భారీ, అత్యంత భారీ వర్షాల వలన ఆయకట్టు రైతులు అప్రమత్తంగా ఉండగలరు. గ్రామ ప్రజలు ఎవరూ కూడా వాగులు, కాలువలు, చెరువులు మరియు జలపాతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించగలరు. అదేవిధంగా ఎవరివైనా పాత ఇండ్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండగలరు అని గ్రామ పంచాయతీకి సమాచారం ఇచ్చి పునరావాస కేంద్రంలో ఉండగలరు,విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదు. విద్యుత్ తీగలు ఎక్కడ అయిన తెగి వుంటే వెంటనే విద్యుత్ శాఖ వారికి తెలియజేయగలరు. ప్రైమరీ స్కూల్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

## జాతీయ కుటుంబ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి తహసిల్దార్.

### - ఆసియా ఫాతిమా.

**రెంజల్, ఆగష్టు 13(ప్రజాజ్యోతి ):** జాతీయ కుటుంబ సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రెంజల్ తాహసిల్దార్ ఆసియా ఫాతిమా తెలియజేశారు. కుటుంబంలోని ప్రధాన ఆర్థిక సంపాదన వారసుడు మరణిస్తే కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మృతి చెందిన కుటుంబ పెద్ద 18 నుండి 60 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. మరణించిన వ్యక్తి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, లబ్ధిదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, బ్యాంకు బుక్ తో మీ సేవలో అప్లై చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం అప్లై చేసిన సర్టిఫికెట్ను తాహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## విద్యార్థుల దృష్టి జీవిత లక్ష్యంపై ఉండాలి

### - మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు

### -మాక్లూర్ ఎస్. ఐ రాజశేఖర్



**మాక్లూర్ ఆగష్టు 13( ప్రజా జ్యోతి )** విద్యార్థుల దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని స్థానిక ఎస్సై రాజశేఖర్ సూచించారు. మండలంలో కల్లేడి, చిన్నాపూర్, ప్రభుత్వ పాఠశాలలో మాక్లూర్ జూనియర్ కాలేజీ లో బుధవారం మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడారు.. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలన్నారు. విద్యార్థుల దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచిం చారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చే స్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరుణించని కారుమబ్బులు..

# నిండని జలాశయాలు



**మోర్తాడ్ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)** వర్షాకాలం సగం కాలాన్నిదాటినప్పటికిని ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాలలో చెరువులు కుంటలు నిండక నీటి నిల్వలు లేక బోసిపోతున్నాయి. మే చివరి వారంలో మూడు రోజుల పాటు కుండపోత వర్షాలు కురవడంతో ఆనందపడ్డ రైతులు ఆనాడే పంటల సాగుకు ప్రాణం పోసారు. ఆ తరువాత వర్షకాలం ప్రారంభం అయినప్పటికిని చిరు జల్లులే కాని భారీ వర్షాలు జాడలేదు. రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం ఒక్క మోర్తాడ్ మండలంలోనే 33% వర్షపాతం లోటుగా ఉన్నట్టు లెక్కలు తేల్చాయి. చెరువులు కుంటల్లో కనీస మాత్రం కూడా నీటి నిలువలు లేకపోవడంతో ఇటు రైతులతో పాటు అటు అధికారులు కూడా ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఒకవైపు రాష్ట్రంలో చాలా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికిని ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మోర్తాడ్ కమ్మర్పల్లి భీమ్గల్ వేల్పూర్ ఏర్గట్ల తదితర మండలాలలో వర్షాలు ఆశజనకంగా లేవు. దాదాపు వారం రోజులుగా ఆకాశమంతా మేఘావృతమై కారు మబ్బులు కమ్ముకొని ఉన్నప్పటికిని, ఆ స్థాయిలో వర్షాలు మాత్రం కురవడం లేదు. జూన్ మాసంలో మండలంలో 152.1 మిమి వర్షపాతం కురవాల్సిండగా కేవలం 128., 8 మిమి వర్షం మాత్రమే నమోదు అయింది. అంటే పదిహేను శాతం లోటుతోనే వర్షాకాలం ప్రారంభమైందని చెప్పవచ్చు. జులై నెలలో 292.2 మిమి వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 42 శాతం లోటుతో 168.7 మిమి వర్షం మాత్రమే కురిసింది. ఆగస్టులో ఇప్పటివరకు 106. 5 మిమి వర్షం కురవాల్సి ఉండగాకేవలం 70 శాతం మాత్రమే నమోదు అయింది. ఈ లెక్కన మండలంలో ఇప్పటివరకు 33 శాతం వర్షపాతం లోటుగా కురిసింది అని చెప్పవచ్చు. ఈ వర్షాలు కూడా చెదురు ముదురువే కావడంతో పెద్దగా చెరువులలో నీటి నిలువలు పెరగడం కానీ భూగర్భ జలమట్టం పైకి రావడం కానీ జరగలేదని చెప్పవచ్చు. 29 ఫీట్ల నీటి నిలువ సామర్థ్యం ఉన్న మోర్తాడ్ ముసలమ్మ చెరువులో ఇప్పటివరకు కేవలం 9 ఫీట్ల నీరు మాత్రమే నిలువ ఉంది. ఈ ప్రాంతంలోని అతిపెద్ద చెరువులుగా భావించే మోర్తాడ్ ముసలమ్మ చెరువు బషీరాబాద్ కాడి చెరువుల పరిస్థితి ఇలా ఉందంటే చిన్న చితక చెరువులు, కుంటల పరిస్థితి చెప్పనక్కరలేదు. ఎక్కడికి అక్కడ చెక్ డ్యామ్ నిర్మాణాలు, చెరువుల్లో భారీగా పూడిక తొలగింపు కార్యక్రమాలు చేయడంతో గొలుసుకట్టు చెరువుల పరిస్థితి మరి దారుణంగా ఉంది. ఈసారి ఖరీఫ్ సీజన్లో రైతులు మొక్కజొన్న పసుపు సోయా పంటలతో పాటు వరి పంటను కూడా సాధారణ విస్తీర్ణానికి మించి సాగు చేసినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో ఎక్కువగా రైతులంతా భూగర్భ జలాల పైనే ఆధారపడి పంటలు సాగు చేస్తారు. చెరువులు కుంటల కింద సాగయ్యే పంట విస్తీర్ణాల శాతం కూడా తక్కువేమీ కాకున్నా, చెరువులు కుంటలు నీళ్లు లేకపోవడంతో పంట కాళ్ల ద్వారా నీటి విడుదలకు ఆస్కారం లేకుండా పోతోంది. తలాపుకు సంద్రమున్నా. తలాపు సముద్రం ఉన్న తాగేటందుకు గుక్కెడు నీళ్ల కరువు అన్నట్లుగా ఉంది ఈ ప్రాంత రైతుల పరిస్థితి. నియోజకవర్గ కేంద్రంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిలువలు పూర్తిస్థాయిలో ఆశాజనకంగా లేకపోవడంతో నీటి విడుదలపై మీమాంశాలు జరుగుతున్నాయి. వాస్తవానికి గత సంవత్సరం ఈ సమయానికి కాలువ ద్వారా చెరువులకు ప్రాజెక్ట్ నీటిని అందించారు. ఈసారి మటుకు ప్రాజెక్టులో నీటి నిల్వలు ఆశాజనకంగా లేకపోవడంతో నీటి విడుదల కార్యక్రమం ఇప్పుడా అప్పుడా అన్నట్లుగా సాగుతోంది. చౌటుపల్లి హనుమంత్ రెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మోర్తాడ్ కమ్మర్ పల్లి దాదాపు 18 చెరువులకు నీరు అందాల్సి ఉండగా ఇప్పటివరకు ప్రాజెక్టు కు మూలమైన లక్ష్మీ కాలువకు దాని ద్వారా శెట్పల్లి రామ్ సాగర్ చెరువుకు నీరు అందలేదు. మోర్తాడు పెద్దవాగులో చేపట్టిన పాలెం తొర్తీ ఎత్తిపోతల పథకాలు కూడా అలంకార ప్రాయంగానే ఉండిపోతున్నాయి. కమ్మరపల్లి మండలంలోని గట్టు పొడిచిన వాగు ప్రాజెక్ట్ జలాలు కూడా మోర్తాడు మండలానికి మరీచికలే అవుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే తప్ప ఈ పరిస్థితిలో మెరుగుదల కనిపించే అవకాశాలు లేవన్నది సుస్పష్టం. వరద కాలువలో నీటి నిలువలు ఆశజనకంగా ఉండటం ఆ చుట్టూ ప్రక్కల పంటలు సాగు చేస్తున్న రైతుల పంట భూములలో కాస్త మెరుగుదల కన్పిస్తుంది. భారీ వర్షాలు కురిస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మెరుగుదల కనిపించదని, ప్రాజెక్టు ద్వారా నీటి విడుదలను చేపట్టి చెరువులు కుంటలు నింపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రైతులు అంటున్నారు. వర్షాలు కురవక భూగర్భ జలమట్టం పెరగకపోతే తద్వారా బోర్లు ఎండిపోయి ప్రమాదం ఉందని, అదే జరిగితే కనీసం గ్రామాల్లో ప్రజలకు తాగునీటిని కూడా అందించలేక పోతామని అధికారులు అంటున్నారు. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు ఇదిలా వుండగా రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుండడం, కారు మబ్బులతో కమ్ముకొని ఉండటంతో రైతులు ఆశజనకంగా ఆకాశం వైపే చూస్తున్నారు. భారీ వర్షాలు కురవాలని చెరువులు కుంటలు నిండటంతో పాటు భూగర్భజల మట్టం పెరగాలని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## బహుళ జాతి కంపెనీలు భారతదేశాన్ని, వ్యవసాయ రంగాన్ని వదిలి వెళ్లాలి

### - కేంద్ర కార్మిక సంఘాలు



**ఎడపల్లి ఆగస్ట్ 13 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర కార్మిక సంఘాల నాయకత్వంలో బుధవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరియు భారత దేశ ప్రధాని మోదీల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీ యూ సీ ఐ (ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా )రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు జె శంకర్ గౌడ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పి వరదయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి పోశెట్టి లు మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా 83వ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు మన దేశవ్యాప్తంగా బహుళ జాతి కంపెనీలు భారతదేశాన్ని మరియు భారత వ్యవసాయ రంగాన్ని విడిచి వెళ్లిపొండి అంటూ అమెరికా దేశ అధ్యక్షులు ట్రంప్, భారత ప్రధాని మోడీల దిష్టిబొమ్మలను, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పంద కాపీలను దగ్ధం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బోధన్ పట్టణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ మనదేశంలో పరాయి పాలకుల ఆదిపత్యమే కొనసాగుతున్నదని వ్యాపార వాణిజ్య రంగాలలో అమెరికా పాలకుల దోపిడి విధానమే నడుస్తున్నదని, మన దేశంలో మోడీ మేకిన్ ఇండియా అని ఎంత చెప్పినా ఆ పెట్టుబడులన్నీ బయట దేశాల కార్పొరేట్ సంస్థలయేనని దాని మూలంగా ఇక్కడి దేశ సంపదనంతా పరాయి పాలకులు కొల్లగొట్టుకు పోతున్నారని అన్నారు. మన దేశాన్ని 11 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలనన్నింటిని ప్రైవేటీకరిస్తున్నారని దీని మూలంగా దేశంలోని కార్మిక వర్గం నిరుద్యోగులుగా మారుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని దేశ ఆర్థిక వ్యవస్థ అధోగతి పాలవుతుందని అందుకే మన భారత దేశ ప్రజలు నేడు ఆనాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో నేటి పాలకుల పరాయికరణ విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ఇర్షాద్ భాయ్, డి. పోశెట్టి,రాజేందర్ సింగ్, జైల్ సింగ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి. సీతారాం, సిఐటియు నాయకులు పోశెట్టి, నరేష్, ఐఎఫ్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో క్రీడలు

**సిరికొండ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో క్రీడల నిర్వహిస్తున్నారు. ఆగస్టు15, 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు నరేష్ తెలిపారు. కబడ్డీ, టంగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, రన్నింగ్, మ్యూజికల్ చైర్, సంస్కృతిక కార్యక్రమాలు తదితర ఆటలను నిర్వహిస్తున్నామని, క్రీడల వల్ల విద్యార్థులకు శారీరక ఉత్సవం, పిల్లల ఎదుగుదలకు ఆటలు ఎంతో ముఖ్యం, ఆటలతో విద్యార్థులకు ఎక్సర్సైజ్ అవుతుందని మంచి ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం రోజు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తామని ప్రధాన ఉపాధ్యాయుడు నరేష్ తెలిపారు.



# బోధన్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించిన ఎంపీకి
# కృతజ్ఞతలు తెలిపిన భాజపా నాయకులు



**ఎడపల్లి ఆగస్ట్ 13 (ప్రజాజ్యోతి)** బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు డెబ్బై లక్షల రూపాయల ఎంపీ లార్డ్స్ నిధులు కేటాయించినందుకు ఎంపీ ధర్మపురి అరవింద్ ను కలిసి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశామని బోధన్ భాజపా పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపికిషన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్ మాట్లాడుతూ బోధన్ అభివృద్ధికి బాటలు వేస్తూ పటాన్ చెరువు నుండి బోధన్ గుండా అదిలాబాద్ వరకు కొత్త రైల్వే లైన్ ను మంజూరు చేసినందుకు, నవీపేట ,ఎడపల్లి ,బోధన్ పట్టణంలో ఆర్ఓబి ఫ్లైఓవర్లు మంజూరు చేసినందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు అందుకు కృషి చేసిన మెడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి లకు బోధన్ నియోజకవర్గ బిజెపి పార్టీ తరఫున మరియు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ కు బోధన్ నియోజకవర్గం పై ప్రత్యేకమైన అభిమానం ఉందని, ఇంకా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఆయనకు బోధన్ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఎనుగంటి గౌతం, బిజెపి నాయకులు గుంత గంగాధర్, కస్పా లింగం పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండాలి...ఎస్సై ముత్యాల రమ

**ఎడపల్లి ఆగస్ట్ 13 (ప్రజాజ్యోతి)** యువత యువకులతో పాటు బడి ఈడు బాలురు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ అన్నారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్సై రమ మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంజాయి, గుట్కా, సిగరెట్ తో పాటు మద్యం ఇతర మత్తు పదార్థాలు సేవించడం పట్ల యువత బానిసలు అవుతారని ఆమె గుర్తు చేశారు. అంతేకాకుండా కుటుంబాలలో చిన్నపాటి గొడవలు పడే అవకాశాలుంటాయన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. 18 సంవత్సరాలలోపు ఉన్న చాలామంది, బాలురు ఇప్పటినుండే మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నట్లు ఎస్సై గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్త చర్యలు తీసుకుని వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే బాలురు, యువత



భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎడపల్లి పోలీస్ సిబ్బంది లాల్జీ, నరేష్, పాఠశాల బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే 72 గంటలలో భారీ వర్షాలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిపి

**సిరికొండ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** రాబోయే రెండు మూడు రోజుల భారీ వర్ష సూచన దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కింది సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల భద్రత దృశ్య 24 గంటలు పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రకటనలో తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దు. జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. కావున అట్టి ప్రదేశాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన



విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నాయి కావున ప్రజలు అప్రమత్తంగా ఉండవలెను. ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ , మునిసిపల్ , వ్యవసాయం , గ్రామీణాభివృద్ధి , పశుసంవర్ధక , ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలి అని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అత్యవసర సమయంలో డయల్ 100 (లేదా ) పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712659700(లేదా ) సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## సిరికొండ మార్కెటింగ్ షెడ్డు నిర్మాణానికి ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ

**సిరికొండ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** సిరికొండ మార్కెటింగ్ షెడ్డు నిర్మాణానికి ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ. సిరికొండ మండల కేంద్రంలో రెండు ఎకరాల పై ఉన్న మార్కెటింగ్ కమిటీ ఖాళీ స్థలం లో ప్రతి మంగళవారం అంగడి జరుగుతుంది. కాలు స్థలం వారానికి ఒకసారి మాత్రమే వినియోగంలో ఉంటుంది. సరైన వసతి సౌకర్యాలు లేక ముఖ్యంగా షెడ్డు నిర్మాణం



లేక వ్యాపారస్తులు వర్షాకాలంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి మంగళవారం కాకుండా షెడ్డు నిర్మిస్తే ప్రతిరోజు మార్కెటింగ్ నడుస్తుందని గ్రామ అభివృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని, గ్రామ ప్రజల తరపున బుధవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను మర్యాదపూర్వకంగా కలిసి మార్కెటింగ్ షెడ్ గురించి సమస్యను వివరించిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ధర్పల్లి బాపూరావు, కనగందుల గోపి, కామాని కిరణ్, బచ్చు మారుతి, గాంధారి రవి, తదితరులు కార్యకర్తలు. అనంతరం ఎంపీ అరవింద్ షెడ్డు నిర్మాణానికి సానుకూలంగా స్పందించి అతి త్వరలో షెడ్డు నిర్మాణానికి తగిన నిధులు, త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ధర్పల్లి బాబురావు తెలిపారు.

## విద్యార్థులకు టై బెల్టులు వితరణ చేసిన మాజీ సర్పంచ్

**నాగిరెడ్డిపేట్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకం పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని 87మంది విద్యార్థులకు బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు టై




బెల్టులను వితరణ చేశారు . ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టప డి చదివి మంచి జ్ఞానాన్ని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చి క్రమశిక్షణతో కూడిన విద్య ఆటలు పాటలు నేర్చుకొని అన్ని రంగాల్లో రాణిస్తూ పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ ,పంచాయతీ కార్యదర్శి శంకర్ నాయక్ ,మాజీ సర్పంచ్ లక్ష్మా గౌడ్,మాజీ ఎంపీటీసీ రమావత్ దేవి సింగ్ ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ మిద్దె బాబురావు ,పాఠశాల మాజీ చైర్మన్లు జోడు సురేందర్ ,మిద్దె బాలరాజ్,పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ రాకేష్ రియాజ్ తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తం గా ఉండాలి. కార్యదర్శి సంధ్య

**కమ్మర్ పల్లి ఆగస్టు 13. ప్రజా జ్యోతి.** కమ్మరపల్లి మండలం ని నాగపూర్ గ్రామ ప్రజలకు మన రాష్ట్రంలో ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న భారీ, అత్యంత భారీ వర్షాల వలన ఆయకట్టు రైతులు అప్రమత్తంగా ఉండగలరని గ్రామ కార్యదర్శి సంధ్య తెలిపారు. గ్రామ ప్రజలు ఎవరూ కూడా వాగులు, కాలువలు, చెరువులు మరియు జలపాతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించగలరు. అదేవిధంగా ఎవరివైనా పాత ఇండ్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండి గ్రామ పంచాయతీకి సమాచారం ఇచ్చి పునరావాస కేంద్రంలో ఉండగలరు. విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదు. విద్యుత్ తీగలు ఎక్కడ అయిన తెగి వుంటే వెంటనే విద్యుత్ శాఖ వారికి తెలియజేయగలరు. స్కూల్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో గ్రామ పంచాయతీకి సమాచారం ఇవ్వగలరు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగరేసుకోవాలి....తహసిల్దార్ దత్తాద్రి



**ఎడపల్లి ఆగస్ట్ 13 (ప్రజాజ్యోతి)** జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి తాసిల్దార్ దత్తాద్రి అన్నారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కుటుంబంలో ఒకరు (కుటుంబ పెద్ద), మరణిస్తే ఆ వ్యక్తికి సంబంధించిన పత్రాలను జతపరిచి ఈ పథకానికి మీసేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయసు గల వ్యక్తులు చనిపోయినట్లయితే 20,000వేల రూపాయలను ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. మరణించిన వ్యక్తికి సంబంధించిన మీసేవలో అప్లై చేసిన దరఖాస్తు పత్రాలు మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్ ), ఆధార్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, కులం, ఆదాయం సర్టిఫికెట్లు,బ్యాంక్ పాస్ పుస్తకం తో పాటు పాస్పోర్ట్ సైజు ఫోటోలు జతపరిచి సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించిన ఇందల్వాయి ఎస్సై



**ఇందల్వాయి మండలం ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్సై నల్లవెల్లి గ్రామంలో జడ్. పి. హెచ్. ఎస్ స్కూల్లో నాశముక్త భారత్ అభియాన్ భాగంలో డ్రగ్స్ మత్తు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంలో ఎస్సై సందీప్ పలు అంశాలపై పిల్లలకు మాదకద్రవ్యాలు తీసుకోవడం సరైంది కాదని వీటిని వాడితే జీవనాన్ని ఆసనం చేస్తుందని ఆయన అన్నారు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తల్లిదండ్రుల కు ఉపాధ్యాయులకు విధేయులై ఉండి వాళ్ళు చెప్పిన మాటలు నడవాలని ఎస్ఐ కోరడమైనది, ఈ కార్యక్రమంలో సిబ్బంది గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**సిరికొండ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** మండలంలో అర్హత కలిగిన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటన ద్వారా సిరికొండ ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి సూచించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ఈ పథకం కింద 20,వేల ఆర్థిక సాయం అందజేయబడుతుందని ఒక ప్రకటనలో తెలిపారు ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఎన్ ఎఫ్ బి ఎస్ వర్తిస్తుందని అన్నారు. ప్రాథమిక జీవనాధార వ్యక్తి



మరణించినట్లయితే అతని వయసు 18 ఏళ్ల పైబడి 60 ఏళ్లలోపు ఉండాలని సూచించారు. అర్హులైన వారు మీ సేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మరణించిన వ్యక్తి మరణ ధ్రువపత్రం. మరణించిన వ్యక్తి మరియు లబ్ధిదారుని ఆధార్ కార్డు. మరణించిన వ్యక్తి మరియు లబ్ధిదారుని పాస్పోర్ట్ సైట్ ఫోటోలు. రేషన్ కార్డ్. కుటుంబ సభ్యుల ధ్రువ పత్రం (ఎఫ్ ఎం సి). లబ్ధిదారుని కులం, ఆదాయ ధ్రువపత్రం. లబ్ధిదారుని బ్యాంక్ పాస్ బుక్. అర్హత కలిగిన కుటుంబ సభ్యులు సమీప మీసేవ కేంద్రానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవడానికి తహసిల్దార్ కార్యాలయాన్ని సాంప్రదించవలసినదిగా ప్రకటనలో తెలిపారు.